## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నకిరేకల్ :** మండలంలోని మర్రూర్, చందుపట్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 33 కేవీ లైన్, ఏబీ స్విచ్‌ల మరమ్మతులు చేస్తున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ సాయి గణేశ్ తెలిపారు. ఆయా గ్రామాల సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

**కేతేపల్లి:** మండల కేంద్రంతోపాటు చెర్కుపల్లి గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసే 33/11కేవీ లైన్‌కు తగులుతున్న చెట్లను తొలగిస్తున్నందున శుక్రవారం ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని మండల ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కేతేపల్లి, చీకటిగూడెం, గుడివాడ, కొత్తపేట, కొర్లపహాడ్, ఇనుపాముల, కాసనగోడు, చెర్కుపల్లి, తుంగతుర్తి, బండపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

### కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**నల్లగొండ టూటౌన్ :** పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియాకు చెందిన విద్యార్థులకు గురువారం కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో చిత్రం సోములు, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నేడు రక్తదాన శిబిరం

**నల్లగొండ:** ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానం ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

### అక్రమ మద్యం పట్టివేత

**మర్రిగూడ :** అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తుండగా పోలీసులు దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని లెంకలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. లెంకలపల్లికి చెందిన చేపల స్వామి తన ఇంట్లో బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి సుమారు 7.8లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ శంకర్, సిబ్బంది శ్రీనివాస్, సైదులు, యాదయ్య పాల్గొన్నారు.

### విద్యార్థి అదృశ్యం




చిలకల నాని

**తిప్పర్తి :** విద్యార్థి అదృశ్యమైన ఘటన తిప్పర్తి మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండలోని గొల్లగూడకు చెందిన చిలకల రాము కుమారుడు చిలకల నాని తిప్పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతూ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉంటున్నాడు. జ్వరం వస్తుండడంతో నానిని నవంబర్ నెలలో ఇంటికి పంపించారు. జ్వరం తగ్గిన తరువాత ఈ నెల 3న తండ్రి రాము విద్యార్థి నానిని ఆటో ఎక్కించి తిప్పర్తి హాస్టల్‌కు పంపించాడు. ఈ నెల 4న తండ్రికి ఫోన్ చేసి బడికి పోతున్నా అని చెప్పాడు. గురువారం చిలకల రాము తన కొడుకును చూడడానికి రావడంతో హాస్టల్‌లో కనిపించలేదు. రాము ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నల్లగొండ టూటౌన్:** నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన రూ. 8.67 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నల్లగొండలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అందజేశారు. కార్యక్రమములో కట్టా శ్రీనివాస్, లతీఫ్, ముక్కాముల వెంకన్న, నారి నర్సింహ, సైదిరెడ్డి , కర్నాటి మల్లేష్, శ్రవణ్ గౌడ్ పాల్గొన్నారు.

### ప్రధానోపాధ్యాయుడికి అరుదైన గౌరవం



లచ్చిరాం

**నల్లగొండ, మర్రిగూడ:** మర్రిగూడ మండలం దామెరభీమనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా వారి నుంచి రూ.10వేల విలువ చేసే పుస్తకాలను గురువారం పోస్టు ద్వారా అందుకున్నారు. లచ్చిరాం ఈ విద్యా సంవత్సరంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్రం నుంచి నేషనల్ జ్యూరీకి ఎంపికయ్యారు. వివిధ రాష్ట్రాల నుంచి నేషనల్ జ్యూరీకి ఎంపికైన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియాలో శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ రూ.10వేల విలువ చేసే పుస్తకాలను అందజేస్తుంది. తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరుగురు ఉపాధ్యాయులు నేషనల్ జ్యూరీకి ఎంపిక కాగా అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి లచ్చిరాం ఒక్కరే ఉండడం విశేషం. ఈ సందర్భంగా లచ్చిరాం మాట్లాడుతూ.. తనకు అందించిన పుస్తకాలను మర్రిగూడ మండలంలోని వివిధ పాఠశాలలకు అందజేస్తానని తెలిపారు. లచ్చిరాంను డీఈఓ బొల్లారం భిక్షపతి, ఎంఈఓ బిట్టు శ్రీను, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్, మాలతి శారద, కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# గోమాత సేవలో యువత..

- 5 ఆవులతో 2017లో గోశాల ప్రారంభం
- ప్రస్తుతం 95కు చేరుకున్న గోవులు
- ఆదర్శంగా నిలుస్తున్న శ్రీకృష్ణ గోశాల సభ్యులు



శ్రీకృష్ణ గోశాలలో ఉన్న ఆవులు, దూడలు



గోమాతలతో శ్రీకృష్ణ గోశాల సభ్యులు

**కట్టంగూర్ :** గ్రామీణ ప్రాంతంలో గతంలో ఏ ఇంటి ఎదుట చూసినా ఆవులు, గేదెలు, ఎద్దులు కనిపించేవి. స్వచ్ఛమైన పాలకోసం పల్లెల్లో ఇంటింటా ఆవులను, గేదెలను పెంచేవారు. కానీ రానురాను వాటి పోషణ భారమైంది. పల్లెల్లో పశు సంపద తగ్గుతూ వస్తోంది. కట్టంగూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన తండు సైదులు, బసవోజు వినోద్, పాలోజు జలేందర్, గడగోజు అశోక్, గడగోజు వెంకన్న, చొక్కళ్ల మల్లికార్జున్, ఆందోజు కుమారస్వామి అనే ఏడుగురు యువకులు గో పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. కట్టంగూర్‌లోని పెద్ద చెరువు సమీపంలో శ్రీకృష్ణ గోశాలను 2017 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. మొదట 5 ఆవులతో గోశాలను ప్రారంభించారు. ప్రస్తుతం శ్రీకృష్ణ గోశాలలో 60 ఆవులు, 35 దూడలతో కలిపి మొత్తం గోవుల సంఖ్య 95కు చేరుకుంది. గోవుల కోసం ప్రత్యేకంగా మూడు ఎకరాల స్థలం కేటాయించి 10 గుంటల స్థలంలో 3 రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు.

**దాతల సాయంతో షెడ్ల నిర్మాణం**

గోవులను చలి, ఎండ, వాన నుంచి రక్షించేందుకు గోశాలలో దాతలు ఇచ్చిన రూ.10 లక్షలతో రెండు షెడ్లను నిర్మించారు. మరో షెడ్డుకు సరిపడా నిధుల్లేక పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. మరో దాత ఆవుల దప్పిక తీర్చేందుకు బోర్ వేయించాడు. ఆవులకు కావాల్సిన గడ్డికి దాతలు ముందుకొచ్చి రూ. 2 లక్షలు అందజేశారు. ఇటీవల ట్రాక్టర్ కొనుగోలుకు ఓ దాత రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. గోవులకు దాణా, గడ్డి వేసి నీళ్లు తాపేందుకు ఇద్దరు కూలీలను ఏర్పాటు చేశారు.

**గృహ ప్రవేశాలకు ఉచితం**

కొత్తగా నిర్మించుకున్న ఇళ్లల్లో మొదటిసారి తప్పనిసరిగా ఆవు, లేగదూడలతో గృహ ప్రవేశం చేయించడం ఆనవాయితీ. శ్రీకృష్ణ గోశాల కమిటీ సభ్యులు ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండా గృహ ప్రవేశాలకు ఉచితంగా గోవులను పంపుతున్నారు. అలాగే రైతుల అవసరాలకు గోవులను ఇస్తున్నారు. ఎవరైనా ఆవులను పంపిస్తే వాటిని గోశాలలో పెంచుతామని సభ్యులు చెబుతున్నారు. అందుకు కమిటీ అధ్యక్షుడు బసవోజు వినోద్ 9666868622 నంబర్‌ను సంప్రదించాలని కోరుతున్నారు.

### గోశాల అభివృద్ధికి సహకరించాలి



మా శక్తిమేర గోశాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. గోవులకు షెడ్‌లో వాటర్ ట్యాంకు, ఫ్లోరింగ్, దాణా వేసేందుకు గాడీలు, ఫినిషింగ్, షెడ్ రేకులు లేక ఇబ్బంది కలుగుతోంది. గోవుల సంఖ్య పెరగడంతో గడ్డి, దాణా ఖర్చులు పెరిగిపోయాయి. దాతలు ముందుకొచ్చి గోశాల అభివృద్ధికి విరాళాలు ఇచ్చి సహకరించాలి.

–గడగోజు అశోక్, కురుమర్తి, గోశాల ప్రధాన కార్యదర్శి

### గోవులపై ప్రేమతో గోశాల ఏర్పాటు చేశాం



గోవులపై ఉన్న ప్రేమతో ఏడుగురు సభ్యులం కలిసి శ్రీకృష్ణ గోశాల ఏర్పాటు చేశాం. 10 గుంటల స్థలంలో షెడ్డు నిర్మించి ఐదు ఆవులతో గోశాలను ప్రారంభించాం. ప్రస్తుతం 95కు చేరుకున్నాయి. దాతలు ముందుకు వచ్చి గోశాల నిర్వహణకు తమ వంతు సాయం అందించాలి.

– బసవోజు వినోద్, శ్రీకృష్ణ గోశాల అధ్యక్షుడు, కట్టంగూర్

## కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



నల్లగొండ టౌన్: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

**నల్లగొండ టౌన్:** అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, పందుల సైదులు, గాదె నర్సింహ, బొల్లు రవీందర్ లక్ష్మీనారాయణ, మనుపటి భిక్షం, మల్లం మహేష్, కొండా అనురాధ పాల్గొన్నారు.

**రామగిరి (నల్లగొండ):** అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా నల్లగొండలో అమిత్‌షా దిష్టిబొమ్మను ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో కొండేటి నరేష్ కుమార్, మహమ్మద్ అలీ, గంట సుమంత్, కొండన్న, వంగూరి సునీల్, కాసర్ల లింగస్వామి, నరేష్ శ్రీకాంత్, నవీన్, సుధీర్, మహేష్ పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల నాయకుల నిరసన**

**నకిరేకల్ :** పార్లమెంట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచేవిధంగా కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడారని ఆరోపిస్తూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నల్లా బ్యానర్‌తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ, వంగూరి వెంకన్న, వంటెపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, ఆదిమల్ల సుధీర్, వంటెపాక అంబేద్కర్, జమదగ్ని, దాసరి లింగయ్య, నాగయ్య, ముశం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో నార్కట్‌పల్లి–నల్లగొండ రోడ్డుపై గ్రామస్తులు గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కిట్టు, రవి తదితరులు పాల్గొన్నారు.

### నేడు నల్లగొండ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్

**నల్లగొండ:** ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జరుగుతున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్–5 క్రికెట్ పోటీలు శుక్రవారం ముగియనున్నాయి. గెలుపొందిన జట్లకు మంత్రి కోమటిరెడ్డి బహుమతులు అందజేస్తారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ తెలిపారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రథమ బహుమతి రూ.2 లక్షల 116, షీల్డ్‌ను నల్లగొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేస్తారన్నారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.లక్షా 116 , షీల్డ్ అందజేయనునున్నట్లు పేర్కొన్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతులు ఉంటాయన్నారు.

### రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

**చిట్యాల:** రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆరోపిస్తూ చిట్యాలలో గురువారం రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, నల్ల బ్యానర్‌లతో నిరసన తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ , రైతు సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, యాదయ్య, రాములు, జిట్ట స్వామి, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, రాజు పాల్గొన్నారు.


### పేదలను ఆదుకోవాలి



రిలే దీక్షలు చేస్తున్న నాయకులు

**మర్రిగూడ :** పేదలకు ప్రభుత్వం జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిరి మహారాజ్ అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన రిలే దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు లపంగి వినోద్‌కుమార్, రాజు, లక్ష్మణ్, గిరి, మైసయ్య, సాయి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె



కట్టంగూర్ : నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

**నల్లగొండ టౌన్:** సమగ్ర శిక్షా ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె గురువారం 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన సమగ్ర శిక్షా ఉద్యోగులను సన్మానించారు. మరణించిన ఉద్యోగులకు క్యాండిళ్లతో నివాళులర్పించారు. సమ్మెకు మల్లేపల్లి ఎంఈఓ ఆర్.నాగేశ్వర్‌రావు, చందంపేట్ ఎంఈఓ కే చందర్, మాజీ ఎంఈఓ సంగ్యానాయక్, జూనియర్ లెక్చరర్ ఎస్ చందర్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, బొడ్డు కిరణ్, కత్తుల కాన్షిరాం, ప్రధాన కార్యదర్శి కోడి భీమ్‌ప్రసాద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, క్రాంతికుమార్, కంచర్ల మహేందర్, ఎం.నీలాంబరి, కొండ చంద్రశేఖర్, గుమ్మల మంజులారెడ్డి, పుష్పలత పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..**

**కట్టంగూర్ :** సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి గురువారం కట్టంగూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్, వేణు పాల్గొన్నారు.

### మహాసభల పోస్టర్ విడుదల

**చిట్యాల:** నల్లగొండలో ఈ నెల 28, 29, 30వ తేదీల్లో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరో మహాసభల ప్రచార పోస్టర్‌ను గురువారం ఆ సంఘం ప్రతినిధులు చిట్యాల జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, మాజీ అధ్యక్షుడు బొప్పని యాదయ్య, ప్రధానకార్యదర్శి గడగోజు సతీష్, ఉపాధ్యక్షులు రంగా రామలింగయ్య, జానకి, కోశాధికారి తోట చంద్రశేఖర్, హెచ్ఎం గోగికార్ మాధవి, శ్రీధర్, ఎండీ.సాధిక్ పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** నల్లగొండలో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్రా రవీందర్ రెడ్డి గురువారం నార్కట్‌పల్లి హైస్కూల్లో ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు రాములు, అరుణ, మండల ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి :** జిల్లా కేంద్రంలో జరిగే మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఎంఈఓ మల్లికార్జున్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు జింకల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు, అజయ్‌కుమార్, కాస్పరాజు వెంకన్న, పల్లేటి వెంకటయ్య, కృష్ణవేణి, లక్ష్మణ్, శంకరయ్య, సంపత్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

## గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన



నల్లగొండ రూరల్ : నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు


**నల్లగొండ రూరల్:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నలుపు రంగు బ్యానర్‌తో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ సత్యనారాయణ, ఎల్లేష్, యాదయ్య, నాగమణి, రేణుక, కలావతి, సైదులు, ఈశ్వర్‌కుమార్, భిక్షమయ్య, రాంబాబు, ఎల్లయ్య, భాస్కర్, సుధాకర్, భాగ్యమ్మ, ఉపేందర్ పాల్గొన్నారు.

**కట్టంగూర్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను గురువారం కట్టంగూర్ పోలీసులు అడ్డగించారు. దీంతో కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం నుంచి కట్టంగూర్ మండల కేంద్రంలోని బస్టాప్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య, కార్మికులు పి వెంకన్న, వెంకటయ్య, రామలింగయ్య, ఊట్కూరి మల్లికార్జున్, గద్దపాటి రవి, వేముల అంజయ్య, ఈదయ్య, లక్ష్మి, జానయ్య, ఎల్ల మ్మ, పార్వతమ్మ, పూలమ్మ ఉన్నారు.

## వైభవంగా ఇరుముడి మహోత్సవం

**నకిరేకల్ :** పట్టణంలోని శ్రీ ఐశ్వర్యసాయి మందిరంలో సాయి స్వాముల ఇరుముడి మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు దుర్గి మురళీధర్‌శర్మ, వినయ్ శర్మ ఇరుముడి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, ఆలయ ప్రతినిధులు ఉప్పల వెంకటరమణ, రాంరెడ్డి, తోనుపునూరి రాంబాబు, బండారు వేణుగోపాల్, దేవరశెట్టి మధుసూదన్, సాయి స్వాములు కూరెళ్ల శ్రీనివాస్, మునుగోటి సైదులు, వంటిపాక సైదులు, సత్యనారాయణ చారి, యాదగిరి, సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

**అయ్యప్పస్వామి మహాపడి పూజ**



నాంపల్లి : పూజలో పాల్గొన్న భక్తులు

**నాంపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో నాంపల్లి శ్రీనివాస్ గురుస్వామి, విఘ్నేశ్వర గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి 18వ మహాపడి పూజ గురువారం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో గోపికృష్ణ, పాల శ్రీను, సంజీవ, సుదర్శన్‌చారి, పరమేష్, రమేష్, సాంబశివ, నరేష్, గిరిధర్ పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



నకిరేకల్ : సర్వే తీరును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత , కమిషనర్ బాలయ్య

**నకిరేకల్ :** ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలయ్య అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలోని 9వ వార్డులో గురువారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అధికారులు సర్వేకు వచ్చినప్పుడు తమ స్థలం డాక్యుమెంట్ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గౌతం, వార్డు ఆఫీసర్ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

**కేతేపల్లి:** ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనకు వచ్చే బృందాలకు దరఖాస్తుదారులు అందుబాటులో ఉండి సహకరించాలని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు కోరారు. మండలంలోని ఉప్పలపహాడ్, తుంగతుర్తి, చెర్కుపల్లి, కొప్పోలు, కొండకింగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ప్రజాపాలనలో 10,504 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీటిలో ఇప్పటివరకు 1560 దరఖాస్తులను కార్యదర్శులు సర్వే పూర్తి చేశారని తెలిపారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

**నల్లగొండ టౌన్:** అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధు బాబును గురువారం అరెస్టు చేసి నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదేవిధంగా మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు అంగరాజు స్వర్ణలత, చింతమల్ల పాండురంగయ్య, లకుమాల లింగయ్య, రొయ్య కిరణ్, ముడుసు భిక్షం, చింతమల్ల వెంకన్న, మందారి ఆంజనేయులు, వెంకన్న, మద్దూరి శ్రీనులను అరెస్ట్ చేశారు.

**నకిరేకల్..**

**నకిరేకల్ :** మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం చలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో నకిరేకల్ మండల మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో గండమల్ల లక్ష్మీనారాయణ, బొప్పని యాదగిరి తదితరులు ఉన్నారు.

**చిట్యాల మండలంలో..**

**చిట్యాల:** చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకుగాను చిట్యాల మండలానికి చెందిన పలువురు మాల మహానాడు నాయకులను బుధవారం రాత్రి ముందస్తుగానే పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం సాయంత్రం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయినవారిలో మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, దాసరి నర్సింహ, మండల అధ్యక్షుడు గోలి భాస్కర్, గాలి చంద్రయ్య, తీగల కిష్టయ్య, వల్లమల్ల యాదగిరి, దాసరి పెద్ద నర్సింహ, నూనె గిరి, బొప్పని యల్లయ్య, బెల్లం క్రాంతి, కట్ట భిక్షం పాల్గొన్నారు.

**మునుగోడులో..**

**మునుగోడు:** మాల మహానాడు నాయకులు అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తారనే ముందస్తు సమాచారంతో పోలీసులు మునుగోడు మండలంలోని మాల మహానాడు నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు, ముచ్చపోతుల నర్సింహ, పెరమాండ్ల ప్రమోద్, బొల్లు సైదులు, నీరుడు రాజారాం, బొల్లు శ్రీను, రామలింగయ్య ఉన్నారు.

**మర్రిగూడలో..**

**మర్రిగూడ :** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లనున్న మాల మహానాడు మర్రిగూడ మండల నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య, మహేశ్వరం రమేష్, పెద్దిరాజు, చెల్లం శంకర్, ఈద కాశి, యాదగిరి, అనిల్, సుందర్, అభి సందేష్ తదితరులు ఉన్నారు.

## పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలి



మాట్లాడుతున్న గుమ్మల మోహన్‌రెడ్డి

**నల్లగొండ:** పార్టీ కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నూతనంగా నియామకమైన నల్లగొండ నియోజక వర్గంలో యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను గురువారం నల్లగొండలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకుడిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదన్నారు. మంత్రి కోమటిరెడ్డి మొదట యువజన కాంగ్రెస్‌లో పనిచేశారని తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జహంగీర్ బాబా, నల్లగొండ మండల అధ్యక్షుడు కేవీఆర్ సతీష్, తిప్పర్తి మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేవీఆర్ పవన్ కుమార్‌లను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, గడ్డం అనూప్ రెడ్డి, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



చిట్యాల : విద్యార్థులను అభినందిస్తున్న గ్రంథాలయ చైర్మన్ దేశబోయిన నర్సింహ

**చిట్యాల:** మండలంలోని వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన బాలుర వాలీబాల్ జట్టు నల్లగొండలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అంతేకాకుండా ఈ నెల 21వ తేదీన జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ నల్లగొండ జిల్లా జట్టు తరపున వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు కూరాకుల యశ్వంత్, దండు వివేక్, గుండ్లపల్లి మధు ఎంపికయ్యారు. వీరిని గురువారం ఆ గ్రామ గ్రంథాలయ సమాచార కేంద్రం చైర్మన్ దేశబోయిన నర్సింహ ఆధ్వర్యంలో సత్కరించారు.

**శాలిగౌరారం మండలానికి ద్వితీయ స్థానం**

**నకిరేకల్ (శాలిగౌరారం):** జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో శాలిగౌరారం మండలానికి చెందిన బాలుర జట్టు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు ఎంఈఓ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడాకారులను, ఫిజికల్ డైరెక్టర్, పీఈటీలను మండల ప్రత్యేక అధికారి మాన్యానాయక్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంపీఓ పద్మ, ఎంఈఓ సైదులు అభినందించారు.

### వ్యవసాయ క్షేత్రం సందర్శన

**చండూరు :** వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు చండూరు గాంధీజీ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు గుర్రంపోడులోని చందా గోవింద్ రెడ్డి, ధనమ్మ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, విద్యా సంస్థల డైరెక్టర్ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

### పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న సీపీఐ

**మునుగోడు:** దేశంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే పార్టీ సీపీఐ అని పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 30న నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్జ రామచంద్రం, బొల్గూరి నర్సింహ, తిరిపారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, లింగయ్య, చలపతి, లాలు, యాదయ్య, పాండు, కైలాస్, వెంకన్న, రమేష్, కృష్ణయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలి

**నల్లగొండ టౌన్:** ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. నల్లగొండలో గురువారం దొడ్డి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సీఐటీయూ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, పరిపూర్ణాచారి, మల్లేష్, సలీం, సైదులు, ప్రమీల, దండెంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

### బీజేపీ బూత్ అధ్యక్షుల నియామకం

**నకిరేకల్ :** చందుపట్ల గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా మునుగోటి నవీన్, ఆలకుంట్ల నరేష్, పుట్ట సైదులు, బుచ్చాల శ్రీకాంత్‌లను నియమించారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి గురువారం నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పుట్ట వెంకన్న, పసూనూరి సైదులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, టంగుటూరి సైదులు, సామ వెంకట్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సోమేశ్వర్, పుట్ట రమేష్, సాయి, పగిళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల:** పట్టణంలోని 101వ పోలింగ్ బూత్ బీజేపీ అధ్యక్షుడిగా ఐతరాజు సైదులు, 100వ పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా పురం ప్రశాంత్ ఎన్నికయ్యారు. వారికి బీజేపీ నాయకులు కునూరు సంజయ్‌దాస్‌గౌడ్, చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనువాస్‌లు గురువారం ధృవీకరణ పత్రాలు అందజేశారు. కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్న గౌడ్, నరేష్‌గౌడ్, రామకృష్ణ, వెంకట్‌రాములు, గాదే శ్రీహరి, వల్కి ఊశీరాం పాల్గొన్నారు.

### 'ఆశా'ల బస్సు జాతాను జయప్రదం చేయండి

**నల్లగొండ టౌన్:** సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల రాష్ట్రవ్యాప్త బస్సు జాతాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి, టి వెంకటమ్మ కోరారు. గురువారం ఆశా బస్సు జాత పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. బస్సు జాతా ఈ నెల 24న దేవరకొండ, 25న నల్లగొండకు చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పోలె సత్యనారాయణ, ప్రేమలత, వీరభద్రమ్మ, సౌజన్య, శోభారాణి, పాల్గొన్నారు.